# గొబగుండె మంది

- సూరేపల్లి విజయ



బుచ్చిబాబు బుర్ర చురుగ్గా పనిచేస్తోంది.

జేబులో చెయ్యిపెట్టి చూసుకున్నాడు. హమ్మయ్య భద్రంగా ఉందే వందనోటు అనుకున్నాడు.

దాన్నేంచేయాలో అర్థంకావడంలేదు.

ఉదయమే తను దివాకరంతో పందెంకాశాడు. ఇరవై నాలుగ్గంటల్లోగా ఈ నోటుచెల్లించాలి. చెల్లని నోటును చెల్లించడం ఎలా?

సరిగ్గారెండ్రోజుల క్రితం ఓఇరానీ రెస్టారెంట్‌లో టీ తాగుతుంటే ఎదురుగా ఉన్న టేబుల్ కింద కనిపించింది 'వందనోటు'అదీ ఇద్దరికీ ఒకే సారి.

బుచ్చిబాబు దివాకరం సైగలు చేసుకుని నానా పాట్లుపడి సర్కస్ ఫీట్లు చేసి అరగంట వెయిట్ చేసి ఆ టేబుల్ కింద ఉన్న వందనోటును స్వాధీనం చేసుకున్నారు. నేను కుర్చీ దిగను గాక దిగనని సి.ఎం అంటే బలవంతంగా గవర్నర్ గారొచ్చి దించినంత బిల్డప్‌తో!

తీరా బయటకు వచ్చి చూస్తేమడతలు విప్పాక కనిపించింది. ఆ నోటు చిరిగి శిథిలమై చెల్లని స్థితిలో చిరిగిన నోట్లు తీసుకునేవాడు కూడా ఆనోటు తీసుకోనన్నాడు. అయినా ఆ నోటు మీద ఇద్దరికీ మమకారం చావలేదు. ఇద్దరు నాదంటేనాది అనుకున్నారు అయాచితంగా వస్తే అలాగే ఉంటుంది మరి!

చివరికి ఓ ఒప్పందానికి వచ్చారు. ఆ నోటు ఎవరి దగ్గరున్నా అలంకారానికే తప్ప చెల్లించుకోవడానికి పనికిరాదు. కాబట్టి ఆ నోటు ఎవరు చెల్లిస్తే వాళ్ళకే సొంతమనుకున్నాడు.

ఎవరి పిచ్చివాళ్ళకానందం కదామరి!

సరే. దివాకరం ఓడిపోయాడు. ఎక్కడా ఆనోటు చెల్లలేదు.పైగా భంగపాటు తప్పలేదు. నోటుభద్రంగా బుచ్చిబాబు చేతికిచ్చాడు. ఇప్పుడు బుచ్చిబాబు వంతు.

★ ★ ★

ప్యారడైజ్ హోటల్ రద్దీగా ఉంది. అదెప్పుడూ అలాగే ఉంటుంది.

బుచ్చిబాబు కాసేపు అలాగేచూసి బాగా రద్దీగా ఉన్న టైంలో ఆగుంపులో దూరాడు. వందనోటు కౌంటర్‌లో ఇచ్చి ఏక్ చాయ్ అన్నాడు. అతను హడావిడిగా టోకెన్ ఇచ్చి వెంటనే బుచ్చిబాబు చేయిపట్టుకుని వందనోటు తిరిగిస్తూ నోటుచెల్లదన్నాడు ఉర్దూలో.

నాదగ్గర మరో నోటు లేదన్నాడు బుచ్చిబాబు.

అంతే టోకెన్ లాక్కుని ఎయిడ్స్ పేషంట్‌ని చూసినట్టు చూసి "జావ్... జావ్" అన్నాడు.

బుచ్చిబాబు కు జుత్తు పీక్కోవాలన్నంత కోపం వచ్చింది. దాంతో పాటు కసీ పెరిగింది. ఎలాగైనా ఆ నోటుని చెల్లించాలి.

★ ★ ★

మంజు థియేటర్ దగ్గరికి వచ్చాడు.

కొత్త సినిమా జనం అప్పుడప్పుడే రావడం మొదలెట్టారు. ఇలారద్దీలో ఉన్నప్పుడు నోటుపరిశీలనగా చూడరు. ఇటు సినిమాచూసినట్టు ఉంటుంది. అటు నోటు మార్చినట్టు ఉంటుందనుకున్నాడు.

పదిన్నర అవుతుండగా టికెట్లు ఇవ్వడం మొదలెట్టాడు బుక్కింగ్ క్లర్కు. బుక్కింగ్ కౌంటర్ దగ్గరికి వస్తున్నకొద్ది బుచ్చిబాబులో క్యూరియాసిటీ టెన్షన్.

కౌంటర్ దగ్గరికి వచ్చేశాడు.

"ఒరే బుచ్చీ"

తల తిప్పాడు... ఎదురుగా తనఫ్రెండ్ బాబీ గాడు.

"నువ్వా బాబీ"... జీవంలేని లాఫ్ లాఫుతూ అన్నాడు.

"నాకోటికెట్టు తీయరా.. అప్పట్నుంచీ ఎవడు తగులుతాడా అని చూస్తున్నా" అన్నాడు బాబీ.

"అంటే నువ్వొచ్చి"

అరగంటయింది. అసహ్యంగా క్యూలో ఎవడు నిలబడతాడని ఆగిపోయా"

ఏడుపొకటే తరువాయి. అయినా తమాయించుకొని తలూపాడు.

కౌంటర్‌లో చేయిపెట్టి 'రెండు' అన్నాడు వంద నోటిస్తూ.

టికెట్లు ఇవ్వబోయి కిటికీ చువ్వలమధ్య నుంచి కోపంగా చూస్తూ వేరే నోటివ్వు అన్నాడు.

అవతల బాబిగాడు బుచ్చిబాబు వంకే చూస్తున్నాడు. వెనకజనం బుచ్చిబాబును బండబూతులు తిడుతూ తొందరగా తీసుకోవయ్యా అంటున్నారు. వచ్చేఏడుపు నాపుకుంటూ జేబులో నుంచి పెళపెళలాడే యాభై నోటిచ్చాడు. 'గుడ్ కీపిటప్'' అన్న ఎక్స్‌ప్రెషనిచ్చి రెండుటికెట్లూ ఇరవై నోటు ప్లస్ చెల్లని వందనోటు ఇచ్చాడు.

ఫ్రెండంటే నువ్వేనోయ్. నాటికెట్టు కూడా తీశావ్ థాంక్సరా'' అన్నాడు బాబిగాడు.

వళ్ళు మండినా నిగ్రహించుకొని ముప్పయ్... ఈరోజు లాస్ అనుకున్నాడు.

★ ★ ★

సినిమాచూసిన ఫీలింగ్ కూడా కలగలేదు. ఆరోజు రాత్రి ఏడువరకూ ఆ చెల్లని నోటును చెల్లించాలనే ప్రయత్నం విక్రమార్కుడి లెవల్లో చేసి విసిగిపోయాడు. సరిగ్గా అప్పుడు అతని అదృష్టమో...దురదృష్టమో...

"వస్తావా'' అన్న వాయిస్ వినిపించి వెనక్కితిరిగాడు. వెనక ఓ అమ్మాయి నిలబడిఉంది.

ఆటైప్'' అని చూడగానేఅర్థమైంది.

మరో టైమ్‌లో అయితే బుద్ధిగా వద్దనేవాడే!

ఓ ఐడియా ఫ్లాష్ అయింది.

పైన తథాస్తుదేవతలు నా ఖర్మ అన్నట్టున్నారు.

వెంటనే నా దగ్గర ఈ వందే ఉంది అన్నాడు. వందని మొత్తంగా దాని విశ్వరూపం చూపించకుండా!

ఈసారికి దానితో సరిపెడతాలే అన్నట్టు ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి ఫాలోమీ అన్న మీనింగ్‌తో వెనుదిరిగింది.

బలిపశువులా ఆమె వెంటేవెళ్ళాడు.

★★★

"కంగ్రాట్సరా బుచ్చిబాబూ... మొత్తానికి అనుకున్నది సాధించావు. చెల్లని వందనోటుచెల్లించి అమ్మాయి అందాలను స్వంతంచేసుకున్నావు. నిన్న బాబిగాడు కనిపించే చెప్పాడు. నువ్వు ఆ అమ్మాయితో వెళ్తుండడం చూశాడట. నీకు కంగ్రాట్స్ చెబుదామని వారంరోజుల్నించి ట్రయ్ చేస్తున్నా'' నాన్ స్టాప్‌గా మాట్లాడుతూనే ఉన్నాడు దివాకరం.

అప్పుడు... అప్పుడు కదిలిపోయి తెలుగు గంగనీళ్ళన్నీ (ఉంటే) కళ్ళలోకి తెచ్చేసుకుని దివాకరాన్ని గట్టిగా వాటేసుకుని ఏడ్చేశాడు బుచ్చిబాబు.

ఏమిట్రా ఇది. పందెం గెలిచావు. చెల్లని వంద నోటు మార్చేశావు ప్లస్ అమ్మాయిపొందు''

"నా శ్రాద్ధం నాపిండాకూడు. దాని తద్దినం కూడు'' గట్టిగా అరిచాడు బుచ్చిబాబు ఏడుస్తూనే బరస్ట్ అయిపోతూ.

"ఏమైందిరా''



అమ్మా ! కొంచెం అన్నం ఉంటే పెట్టండమ్మా అడిగాడు బిక్షగాడు.

చెయ్యి ఖాళీ లేదు. అలా వెళ్ళు బాబూ అంది కాంతం.

'మీకు అభ్యంతరం లేకపోతే లోపలకొచ్చి నేనే ఇంత అన్నం పెట్టుకుని వెళ్ళిపోతానమ్మా ! అన్నాడు భిక్షగాడు.

నంద్యాల — చందూ వంశీ

"నా బ్రతుకు 'చే' నంబర్ బస్టాండయింది. చెల్లనినోటు దానికిచ్చా. నా నోటు చెల్లించానని చంకలు గుద్దుకున్నాను తర్వాతతెలిసింది. నాకుఅయిదొందల విలువైన చెల్లనిగనేరియా అంటించిందని మొన్ననే సెక్స్ స్పెషలిస్ట్ దగ్గరికెళ్తే గనేరియా కన్ఫర్మ్ చేసి అయిదొందలు అన్నీ కొత్త నోట్లే తీసుకున్నాడు'' ఏడుస్తూనే చెప్పి "మరోవిషయం తెలుసా... వారంరోజులక్రితం మనకు దొరికిన చెల్లని వందనోటు కూడా ఆ డాక్టర్ దేనట. ఆవిషయం తెలియక కథమొత్తం చెప్పాక కసిగా అలాగా అని నవ్వుతూనే మరో నాలుగు ఇంజక్షన్లు కసుక్కున జబ్బలో గుచ్చాడు'' దివాకరాన్నిమరోసారి వాటేసుకున్నాడు.తెలుగు సినిమాల్లో హీరోయిన్ని వాటేసుకునే హీరోలా!

మొత్తంమీద చెల్లని వంద.. అంటుకున్న చిన్నదాని సుఖరోగం డాక్టర్ ట్రీట్‌మెంట్ వెరసి బుచ్చిబాబు గూబని గుయ్ మనిపించాయి

●



తండ్రి : ఒరేయ్ ! బాబిగా ఈసారి నీకు లెక్కల్లో వంద మార్కులొస్తే 'వీడియో గేమ్' కొనిస్తా.

బాబి : నా వీడియో గేమ్ సంగతి తర్వాతగానీ ముందు నువ్వు లెక్కలు నేర్చుకో డాడీ లెక్కలు తప్పులు చేస్తున్నావని రోజూ మా 'మిస్' నా వీపు వాయిస్తుంది.

గుంటూరు — జొన్నకూటి ప్రశాంతి

# రచయితలకు ఆహ్వానం

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధానికి వైవిధ్యం గల రచనల్ని ఆహ్వానిస్తున్నాం!**

❄ పాఠకుల్ని అలరించే విజ్ఞాన, వినోద, హాస్య రచనలు 6 నుంచి8 పేజీలకు మించకుండా ఉండాలి.

❄ రచనలతోపాటు రచన తన సొంతమేనని తెలిపే హామీపత్రం తప్పనిసరి.

❄ ప్రచురణార్హం కాని రచనలు తిరిగి కోరే వారు తగినన్ని స్టాంపులు అంటించిన కవరు జతపరచాలి.

❄ ఒకరు ఎన్ని రచనలు అయినా పంపవచ్చు. కానీ ప్రతి రచనకూ చిరునామా స్పష్టంగాఉండాలి.

❄ ప్రచురించే విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.

❄ మీ రచనలు పంపవలసిన చిరునామా:

**ఆంధ్రప్రభ**
**ఆదివారం అనుబంధం**
**ఎక్స్‌ప్రెస్ సెంటర్,**
**దోమల్‌గూడ**
**హైదరాబాద్ —500 029**